# చీర నచ్చింది

ఇచ్ఛాపురపు రామచంద్రం

అడల్ట్స్ ఓన్లీ కథ! A

ప్రేమ నవలలో లీనమై పోయిన మోహిని ఒక్కసారి ఉ ులిపడింది. తలుపుమీద ''టక్... ఒక్... టక్...''

ఆ తలుపు తట్టే తీరే చెబు ంది వొచ్చిందెవరో. ఆనందంగా నవ్వుకుంది గతం గుర్తొచ్చి.

ఒకసారి ఇలాంటప్పుడు వ ందుకు''వేళకాని వేళ'' అని తాను నవ్వితే ''మనిషి పు ట్టుకకి వేళుండదు. మనిషి ప్రేమకి మాత్రం వేళ ా ఎందుకు?'' అని బదులు చెబుతూ ఇక మ తనని నోరెత్త కుండా ముద్దుతో తన మూతి బిగించాడు.

మరోసారి ''ఆఫీసు మధ్యలో ఇలా బాసేమీ అనడా?'' అని తనడిగితే

''ఆఫీసరు నాకంటే మూడేళ్ళే పెద్ద. ుక నా హుషా రునర్థం చేసుకోగలరు. అనుమతించన లరు'' అంటూ అమాంతం తనని వాటేసుకున ు.

ఇలా వచ్చినప్పుడల్లా తమాషా అయి కారణాలు చెప్పడంతో అతనికతనేసాటి.

''నా సహోద్యోగి పుట్టుమచ్చల శాస్త్ర చెబుతు న్నాడు. స్త్రీకి ఎడమ వక్షం మీద తేనె గు పుట్టు మచ్చ ఉంటే భర్తకదృష్టమట. నిన్ను పొ డమే అదృష్ట మనుకో. కాని మరోసారి నిర్ధారించుక ామని'' అంటూ అప్పటికే పరిశోధనలోకి దిగి ూడు.

''ఆఫీసుకేదో పనిమీదొకామె వచ్చిం చాలా అందమ యిందంటూ సహోద్యోగులందరూ ప డీ చూసేస్తు న్నారు. నాకైతే ఆమెకంటే నువ్వే ఎన్నో ్ల సౌందర్యవతి అనిపించసాగింది. ఆమె అందమయిం మా మోహినీ అందమయిందా? ఎవరెక్కువ అందగ ? మిలియన్ డాలర్ క్వశ్చన్. స్వయంగానే సందేహం ర్చుకుందా మని...'' మాటలలానే చేతలూ చేతుల ముందుకుసాగి చేరవలసిన స్థానాలను చేరుకుని చేయవ న పనులప్ప టికే చేసేశాయి.

''ఆఫీసులో ఎవరో మినీ పార్టీ అంటే ట్ మాత్రమే ఇచ్చారు. ఎంతకారంగా ఉం ! ఎన్ని నీళ్ళు తాగినా పెదవుల మంట తగ్గదే! ా కాదని.. అప్పటికే తన పెదవులను స్వ ం చేసుకున్న అతని పెదవులు అధరామృ తో తీపి చేసుకుంటూ మూతిబంధమట... ది అతని ఇన్వెన్షనట!


అనురాగానికే ఆదర్శంగా... దాంపత్ నికే దీపికలా... సరసాల అలల తోనూ... శృంగార తరంగాలతోనూ స ుదరంగా రమణీయంగా సాగుతూ వస్తోంది తమ సంసార సాగరం. పిల్లల ేకపోవడంతో సెన్సారూ లేదు. ఇప్పుడూ అందుకే వచ్చుంటాడనుకుం ా తలుపుతీసింది మోహిని.

కాని శ్రీధర్ వచ్చీరావడమే ''అర్జంటుగా బయలుదేరు'' అన్నాడు హడావిడి పడి పోతూ.

''ఏమైంది? ఏదైనా దుర్వార్త? అందరూ క్షేమమేనా?'' భయంగా, ఆత్రంగా అడిగిందామె.

''అలాటిదేమీ కాదు కాని... క్విక్''

ఆ మాటతో ఆమె స్థిమిత పడి... ''అలాగే బయలుదేరు తాను. ఎక్కడి



కని అడగ కూడదని శాస్త్రం. కాని... స్త్రీని కదా? వెళ్లే చోటునిబట్టి బట్టలూ, వేషమూ వెయ్యాలి. అనేక రకాల వేషధారణ. సమయోచితం గానూ, సందర్భానుసారంగానూ... అవి తేలాలంటే వెళ్లబోయేదెక్కడికో ఎందుకో నేనడ గనూ అడగాలి,

తమరు చెప్పనూ చెప్పాలి...''
అంది అట్టే నవ్వకుండా.
''ఊళ్ళోకెల్లా ఖరీదైన పట్టుచీరలు దొరికే ప్రకి. పట్టుచీర కొనడానికి'' చెప్పాడతను.
''పవిత్రమైన పట్టుచీర కొనడానికైతే స్నాన చేసి పరిశుభ్రంగా వెళ్లాలి.'' అంటూ ఆమె బాత్‌రూమ్‌లోకి పరుగెత్తింది. లుపు మూసుకోవడం ఆమెక లవాటు కాకుండా అతనెప్పుడో జాగ్రత్తపడి యూడు.
బాత్‌రూమ్‌లోప్రవేశించడమేమిటి, అతనెప్ తో వెలిబుచ్చిన ఘనమైన ఉద్దే శాలు.
''మనవాళ్లకి బొత్తిగా బుర్రలేదోయ్ మోప దంపతులకి కాట్ సింగిల్ దయి ఉండాలి. బాత్‌రూమ్ డబలయి వుండ . మరి మనవాళ్లేమో అట్నిం చిటు చేస్తారు. భార్యాభర్తా కలిసి జలకాలూ ఆడుతూ చేయకపోతే అదేం బాత్?''
''గత జన్మలో మీరు సినిమా దర్శకులేమో బాత్‌రూమ్ కూడా బూత్రూ మ్‌లా ఉండాలంటున్నారు.''
''అవకాశం రావాలేగానీ ఈ జన్మలోనూ రిగిన ఇరవై సినిమాలకి దర్శ కత్వం చెయ్యగలను ఈజీగా. ఆఫ్‌కోర్స్. నా ందు విశ్వాసముంచిన నిర్మా తల ప్రాథమికావసరం''
వొంటిమీద నీళ్ళు పోసుకుంటూ నవ్వకుం మోహిని. ఆయన కాని బాత్ రూమ్‌లోకి వచ్చాడో చేసేది మామూలు స్నా అవదు. సరసశృంగార జల కాలాటే అవుతుంది. ఇప్పుడు ఏదో అర్జంటం న్నాడు కనుక ఫరవాలేదు. ఈ ఛాయలకి రాడు.
సబ్బు పట్టించుకుంటూంటే ఆమెకి ఒక సం హం.
లేడికి లేచిందే పరుగన్నట్టు ఇంత హఠాత్తుగ పట్టుచీర దేనికి?
ఒహో... రేపు తన పుట్టినరోజు కదూ? త జ్ఞాపకం లేదు. కాని... వారికి మాత్రం గుర్తుంది! వారికి తనంటే అం ప్రేమ. అంత అది.
స్నానాలగది అద్దాలతో కట్టనందుకూ ... ప గది పండువెన్నెల పడేలా కట్టనందుకూ ఆయనకెంత అసంతృప్తో! అతను- కాముకుడు కాదు. సౌందర్యా న్వేషి. భావుకుడు. భర్త మాత్రమే కాదు, ప్రేమికుడు కూడా. భార్య పుట్టినరోజుని జరపడంలో తనదైన ప్రత్యేకత.
అతనితో సమంగా తను సై అంటే సై అంటుంది.
తలరుద్దుకోవడం అయి నెత్తిన నీళ్ళు గుమ్మరించుకుంటుంటూంటే-
''మోహా! ప్లీజ్... ఈ వొక్కసారికీ తొందరగా తెములు. ఆడవాళ్ల స్నానాలకి క్యాలెండర్లూ, అలంకరణకి గడియారాలూ చాలవనే దాన్ని అపప్రథగానే మిగలనివ్వు'' అంటూ బయట నించి ప్రార్థనాపూర్వకమైన హెచ్చరిక.
అతను లోపలికి రాలేదంటే నిజంగా అర్జంటేనన్నమాట. ఆఫీసులో ఏ పని మధ్యలో వచ్చేశాడో తనకి చీర కొనడం కోసం? లేకపోతే ''సౌందర్యవతి అయిన స్త్రీ స్నానం చేసేటప్పుడు నీళ్ళు చేసే చప్పుళ్ళు కూడా సుమధుర సంగీతాలే సుమా! అందమైన వొంటిమీద పాకి- పడి సృష్టించడం వల్ల **కాబోలు** ఆ నీళ్లకు నవరాగాలు-'' అనే శ్రీధర్ ఇలా తలుపు బయట ఉండడుగాక ఉండడు.
ఔనూ. పట్టుచీర ఏ రంగుది కొనుక్కోవాలీ? తనకైతే కలనేతలో నెమలి కంఠం రంగుదిష్టం. కాని అప్పుడెప్పుడో... ఏదో సందర్భంలో ''జామ పండు రంగులో పచ్చగా మిసమిసలాడే నీ శరీరం మీద నీలంరంగు చీర ఎంత ప్రకాశిస్తుందో. రెండురంగులూ ఒక దానితో ఒకటి పోటీపడుతున్నట్లే''
అన్నట్లు జ్ఞాపకం. ఆయననే అడిగితే సరిపోలా? మొగుడు మెచ్చిందే అందమన్నారు పెద్దలు.
ఆమె బాత్రూమ్ నుంచి బయటకు రావడమేమిటి, అతనామెకు అలంకరణ సామగ్రి అందించేసి ఆటోని పిలుచుకొచ్చాడు.
ఆటో పరుగెడుతుంటే ఆమెలో అనుమానం.
తమవి జీతం శాసించే జీవితాలు. బొటాబొటి బతుకులు. అవసరాలనే పూర్తిగా తీర్చలేని ఆర్థికపరిస్థితి. ఖరీదైన పట్టుచీరంటే తమలాటివాళ్లకి అందని చందమామా, రాని కలా. అలాటి పట్టుచీర షాపుల షోకేసుల్లోనో, ఎవరో కట్టుకుంటేనో చూసి ఆనందించి అంతటితో వూరుకోవలసిన ఆర్థిక స్థాయి. అదీకాక... ఇవి నెలమధ్య రోజులు. ఇతనికంత డబ్బెక్కడిది? ఎలా వచ్చింది?
ఏ బోనసో, అరియర్సో , అడ్వాన్సులో అందాయేమో. కానీ పుట్టినరోజు బహుమతిని సీక్రెట్‌గానూ సస్పెన్స్‌లోనూ ఉంచుతాడే సాధారణంగా. ఖరీదైన పట్టుచీర అని కాబోలు ముందుగా చెప్పాడు.
ఆటో దిగింది. ఆమె ఆలోచనలూ ఆగిపోయాయి.
ఊళ్ళోకెల్లా అతిఖరీదైన ఆ షాపులోకి శ్రీధర్ వెంట నడుస్తూంటే మోహిని కొకపక్క కలయో, వైష్ణవ మాయయో అనిపిస్తూనే మరో పక్క మహదానందమూ, గర్వమూ కూడా వేశాయి. కానుకల ఖరీదునీ విలువనీ బేరీజు వేయడం సబబుకాదు. కానీ తన తాహతుకీ, తలకీ మించిన ఖరీదైన జన్మ

ఓడల ప్రదర్శన!

దేశాల ఆచారాలకు అనుగుణమైన దుస్తులు, ...డర్స్ ధరించి అందరినీ అలరించారు.

-కొడిమెల

ముంబాయిలో
జరి ఓ అద్భుతమైన
ఓడ ప్రదర్శనలో
ప్రప ప్రపంచవ్యాప్తంగా జరి
గిన యుద్ధాల్లో పాల్గొన్న
యు ఓడలు ప్రదర్శించ
బడ్డా , 19 దేశాల
నుం వచ్చిన 25 చరిత్రా
త్మక ఓడలు
అం లో పాల్గొన్నాయి.
ముం యిలోని గేట్ వే
ఆఫ్ ఇండియా వద్ద కన్నుల
లప గ్గా జరిగిన
ఉత్స ఇది. ఆయా ఓడ
లకు బంధించిన ఉన్న
తాధి ములు, వారి



దిన కానుకను భర్త నుంచి అందుకోబోత …దంటే భార్యగా తనకెంత గర్వకారణం!

సేల్స్‌మాన్ చిరునవ్వుతో ఆహ్వానించాడ ''దయచేయండి. ఏ రేంజిలో శారీస్ చూస్తారు?''

''ఈ షాపులోకల్లా అతి ఖరీదయినవీ, …త్తమయినవీ'' చెప్పాడు శ్రీధర్.

''ప్లీజ్'' అంటూ తనతో ఒక రూమ్‌లో తీసుకెళ్లాడు వాళ్లని. ఆ గది- పార పాటున స్వర్గం నుంచి జారిపడిన ఇంద్రభ …ర భాగంగా ఉంది. అద్దాల బీరువా లోంచి నాలుగు చీరలు తెచ్చి వాళ్ల ముంద …చి ''ఇవే బెస్ట్ శారీస్ సర్ ఇక్కడ. ఏదైనా ఎనిమిది వేలే. బ్లౌజ్ పీస్ అటాచ్‌డ్ అంటూ వివరించాడు. ''ప్యూర్ కంజీవరం సిల్క్ సర్''

చూస్తూనే కళ్లు తిరిగేనంత పనయింది …హినికి. ఏ చీరకదే అత్యద్భుతంగా ఉంది. సమస్య- ఆ నాలుగింటిలో …ఏది అనికాదు! ఏ మూడూ కాదు అని. అంతలోనే ఆమెకొక భయమ కలిగింది.

ఎనిమిది వేల ఖరీదు చేసే చీర! తనమీద తనికెంత ప్రేమాభిమానాలున్నా పుట్టినరోజు కానుకగా ఇంత ఖరీదైనదా! …మిది వేలంటే అత్యవసరమైనవి ఎన్ని కొనుక్కోవచ్చు! ఇద్దరికీ పనికొచ్చేవి …ని సమకూర్చుకోవచ్చు.

ఆమె అతనికేదో చెబుదామనుకుంది. క…అంతలోనే…

''మోహా! నీకు తెలుసు- నాకు చీరల గు…ంచి ఏమీ తెలియదని. ఏది బాగుందో చూడు. జాగ్రత్త. తీసుకున్నది …ళ్లీ మార్చడానికి వీలుండదు.'' అన్నాడు శ్రీధర్.

''అలా పరవాలేదండీ. కట్టుకోకుండాన…, పసుపుకుంకుమ లాంటివి అంటించకుండానూ వారంలోగా తెస్తే అ… ఖరీదు చేసే మరో చీర మార్చిడి చేస్తాం సర్. కాని అలాటి అగత్యం రాదు …. నాణ్యతకూ, మన్నికకూ పెట్టింది పేరు. ఇవి - ఒరిజినల్ కంచి పట్టు …రలు సర్'' వినయంగా చెప్పాడు సేల్స్‌మాన్.

''మీరు మార్చగలరేమో కానీ నేను మా …లేను'' నవ్వాడు శ్రీధర్.

సెంటిమెంట్! నవ్వుకుంది మోహిని.

''అన్నీ ఇప్పుడే చూడు. రంగు, పొడవు నేత… వగైరాలన్నీ'' హెచ్చరిస్తున్నట్టే అన్నాడు శ్రీధర్.

ఆమె నాలుగు చీరల్నీ ఒకటికి పదిసార్లు …సింది. చీరను భుజం మీదేసుకుని చూసింది. పైటంచు, బోర్డరు పట్టిప… చూసింది. చీర విప్పించి అంగుళమంగుళమూ పరీక్షించింది. పొడవూ, పన… కొలిపించింది. రంగు వెలవదని ధృడపరచుకుంది.

''మేడమ్! క్షమించండి. మీలాటి ఫెయి… కాంప్లెక్షన్ వారికి ఈ కలరు చీర ఎక్సలెంట్‌గా ఉంటుంది'' సిఫార్స్ చేశాడ… సేల్స్‌మాన్. ఆ చీరనే ఎంపిక చేసింది మోహిని.

అప్పుడా చీరను చూశాడు శ్రీధర్. ''బాగుంది. ఆ… ప్యాకింగ్ అదిరిపోవాలి. కావాలంటే అదనంగా ఛార్జి చేయండి. ఇంత బాగున్న చీరకి ప్యాకింగ్ విషయంలో రాజీపడడం అవమానమూ, అన్యాయమూ''

''మీరే చూస్తారు సర్! మీలాటి వారికి ప్యాకింగ్‌కి అదనపు ఛార్జి చేస్తామా? మీరు కౌంటర్‌లో బిల్లు చెల్లిస్తూండండి. ప్యాకెట్ వొచ్చేస్తుంది. ఈలోగా కాఫీ… బోర్నవిటా… కూల్ డ్రింక్… ఏం తీసుకుంటారో చెబితే…'' ఆతిథ్యం వొలకబోశాడు సేల్స్‌మాన్.

''నో థాంక్స్'' అనేశాడు శ్రీధర్. మోహిని ప్రాణం ఉసూరుమంది. ఇద్దరూ కౌంటర్ చేరుకున్నారు.

అక్కడ- శ్రీధర్ ఎనిమిది వేలూ చెల్లిస్తూంటే మోహినికి భయం వేసింది. ఒక్క చీర కోసం ఎనిమిది వేలా? ఆ చీర- ఎప్పుడో ప్రత్యేక సందర్భాలలోనూ పెళ్లిళ్లలోనూ తప్ప కట్టుకుందుకు వాడనే వాడనేకూడదు. చూస్తూ చూస్తూ ఎనిమిది వేల కష్టార్జితం. ఒక చీర పాలయిందా? తనకి లేకపోతే పోయె. శ్రీధరకెందుకు లేకపోయిందీ ఆపాటాలోచన.?

''పద. వెళ్దాం'' శ్రీధర్ మాటలకి కాని ఆమె ఈ లోకంలోకి రాలేదు. అప్పటికే అతను చేతిలో ప్యాకెట్‌తో బయటకు నడుస్తూంటే ఆమె కూడా అతని వెంట కదిలింది. అతనితో పాటే ఆటో ఎక్కింది. ఆటోలో ఎవ్వరూ ఒక్కమాటైనా మాట్లాడలేదు.

ఆమెనింటికి తీసుకువచ్చాక అతనన్నాడు. ''నేనాఫీసుకి వెళ్తున్నాను'' పాకెట్‌ని చేతితోనే పట్టుకున్నాడు. మోహిని నవ్వింది ''మీరా చీరనింటి దగ్గర వొదిలినా మీరు మీ చేతులతో ఇచ్చేవరకూ నేను కట్టుకుని చూసేసుకోను. మీకా భయమూ, సందేహమూ అక్కర్లేదు. నాకూ కొన్ని విషయాలు తెలుసు''

అతని ముఖం- చాలా నేరం చేసినట్లు ఏదోలా అయిపోయింది. ''నన్ను క్షమించు మోహీ''

''ఎనిమిది వేల పట్టుచీర కొన్న నేరానికేనా?'' అంటూ అతన్ని కౌగిలించుకుని ముద్దులు పెట్టుకుంది.

''అదికాదు. ఈ పట్టుచీర నీకు కాదు. నీ కోసం కాదు'' అతని కంఠం లోంచి మాటలు రావడంలేదు.

''జోకులు చాలించండి. ఆటలు పట్టించడానికి నేను రేపు పాపాయిని కానీ యివాళేం కాదు''

''లేదు మోహీ. నిజంగానే ఆ చీర నీ కోసం కాదు. నేనింతలో అంత ఖరీదైన చీర కొనగలనా నీమీదెంత ప్రేమున్నా?'' అతని మాటలలో విచారమూ, విషాదమూ. ''ఇది నీకు కాదు''

''ఐతే మరెవరికి?'' ఆశ్చర్యంగా అడిగిందామె.

''మా కంపెనీకి ఇన్‌స్పెక్షన్ చేయడానికి పైనుంచి ఒక లేడీ ఆఫీసరొచ్చారు''

''అందంగా ఉంటుందా?'' చటుక్కున అడిగింది.

''అందం ఆవిడని చూస్తే మొహం చాటేసుకుంటుంది. కాని ఆమె మా ఆఫీసుని తనిఖీ చేయడానికి కదా వచ్చింది? ఆవిడని సంతోషపరచి సాగనంపితే తప్ప బాసు భవిష్యత్తు బాగుండదు. కనుక ఆవిడ అందగత్తె కాకపోయినా ఆడదే కనుక… చీర పెడితే మురిసిపోతుందని, చీరకొని తెమ్మన్నారు బాసు. డబ్బిస్తే లంచం…చీరైతే గిఫ్ట్''

''సరే. ఆఫీసులో అంతమంది ఉండగా ఆవిడకి చీర కొనేందుకు మీరే దొరికారా?''






''బాస్‌కి నేను కొంచెం ఆంతరంగికుడినని నీకు తెలుసుగా. ఇలాంటి పనులు ఎవరికి పడితే వారికి చెబితే తరువాత అతని కొంపముంచొచ్చని''

''మీ బాసే వెళ్లొచ్చుగా?''

''చీరల ఎంపికలో ఆయనా నాలాగే జీరోయే''

''మీరు నన్ను తీసికెళ్లినట్లు వారు భార్యని వెంటబెట్టుకెళ్లొచ్చుగా షాపుకి?''

''ఆవిడ ఉంటే శ్రీధరెందుకూ? డెలివరీకి వెళ్లింది నెల్లాళ్లకిందట.''

"సరే.. సంగతిదీ అని ముందుగా చెప్పొచ్చుగా? ఈ నాటకం దేనికీ?" కోపంగా చూసింది మోహిని.

"మోహా! ఈ నాటకం నా స్వంతం కాదు. నేను పాత్రధారిని మాత్రమే. దీని దర్శకుడూ, రచయితా మా బాసే. ఆ సీను చెబుతాను విను. నన్ను పిలిచి కర్తవ్యం తెలియపరచి- 'నువ్వొక్కడివే వెళ్తావు? వొద్దు. నువ్వూ నాలాగే శారీస్ విషయంలో వెరీపూర్. ఏనా చీరల గోత్రాలు స్త్రీలకే ఎరుకని సామెత. కనుక మీ శ్రీమతి చేత సెలెక్ట్ చేయించు స్వయంప్రతిభ ప్రదర్శించి వ్యవహారం చెడగొట్టక. అన్నట్టు చీర కొనేయడం అయిపోయే వరకూ ఎవరికోసమో? ఎందుకో? అనేవి మీ శ్రీమతికి చెప్పకు' అని ఆజ్ఞాపించారు. 'ఎందుకనీ?' నేనడిగాను. 'నీకంటే మూడేళ్ళు ముందు పెళ్లయింది కనక. స్త్రీల మనస్తత్వం అంచనా వేయడంలో నేను నీకంటే మూడేళ్ళు సీనియర్ని. ఫాదర్గా ప్రమోషన్ రాబోతున్నవాడిని. భార్య కొన్ని విషయాలలో ఎంత విశాలహృదయో, శ్రీవారి విషయంలోనూ, చీరల విషయంలోనూ అంత సంకుచిత మనస్కురాలు' అంటూ ఉపన్యాసానికి లంకించుకున్నాడు. ఇంటికెవరైనా వివాహిత వచ్చి వెళ్తూందనుకో. కలకాల పునిస్త్రీతనాన్ని కోరడానికి సూచనయిన కుంకుమబొట్టుని ముందు తను పెట్టుకుని తరవాతే ఇతరులకి పెడుతుంది.

నిజమే అనిపించింది నాకూను.

"ఇద్దరు స్త్రీలు- రెండు చీరలు. ఒక్కొక్కరికొకటి సిట్యుయేషన్ వచ్చిందనుకో. ఇద్దరికిద్దరూ మొదటి ఎన్నిక తమదే కావాలని కోరుకుంటారు. తన కోసం కాదని తెలిస్తే చీర సెలెక్షన్లో ఏ స్త్రీ కూడా ఎక్కువ శ్రద్ధ చూపించక పోవచ్చు. అందుకని..."

నిజమే అనిపించాయాయన మాటలు. బాస్ చెప్పిన నిజం స్త్రీలకే కాదు, పురుషులకీ వర్తిస్తుంది. మానవ బలహీనత అది. 'మా మోహీ ఇలాంటి చిన్న విషయాలకీ, చీరలకీ అతీతురాలు' అని చెప్పాలనిపించింది కానీ, మాటకి మాట తెగులూ, నీటికి నాచు తెగులూ అని సామెత కదా? బాస్ మరో క్లాస్ తీసుకుంటాడేమోనని నాకు నేనే సైలెన్స్ ప్లీజ్ చెప్పుకున్నాను.

మోహా! కొంతసేపే అయినా అబద్ధం చెప్పకపోయినా.. నిజాన్ని నీనుంచి దాచినందుకు నన్ను క్షమించు. ఒకటి మాత్రం నమ్ము. నువ్వు పట్టుచీర కట్టుకున్నావా, కట్టుచీర కట్టుకున్నావా అనేది నా గమనింపునకు రాదు. నాకెప్పుడూ నువ్వు నువ్వుగానే అత్యంత ఇష్టమూ, అందమూ" అంటూ పాకెట్ని దూరంగా పెట్టి ఆమెను దగ్గరగా తీసుకుని ముద్దు పెట్టుకోబోతూ ఉలిక్కిపడి ఆగిపోయాడు. మోహిని కళ్లల్లో తడి!

అతను మరింత చలించిపోయాడు. "విచారిస్తున్నావా! ఐతే నన్ను క్షమించలేదన్నమాట. బాధపడకు. ఏదోలా కష్టపడి అలాంటి చీర.. అతి త్వరలోనే" అంటూ ఆమెకు దూరంగా జరగబోయాడు. కాని.. ఆమె అతన్ని కదలనివ్వలేదు. కౌగలించుకుని గద్గదస్వరంతోనే

"ఇది చీర విచారపు కన్నీళ్లు కావండీ. మీ ప్రేమాభిమానాలకి నా హృదయం లోంచి పెల్లుబుకుతున్న ..." ఒక్కసారాగి "సంతృప్తి బాష్పాలూ, గర్వబాష్పాలూ అనాలేమో" అంది. ఆ మాటలతో అతని మూడ్ మారిపోయింది. మళ్లీ ఎప్పటి శ్రీధరైపోయాడు క్షణంలో.

"ఎలాగూ ఇంటికి రానే వచ్చాను. ఒక పనయిపోతుంది." అంటూ నాందిగా ఆమె కనులను ముద్దుపెట్టుకున్నాడు. ఆమె అతని చర్యను సంతోషంగా స్వీకరించింది. వారికి కొంచెం దూరంలో ప్యాకెట్లో ఉన్న చీర.. సిగ్గుపడుతూనే నవ్వుకుంటూంటే- ఆ దంపతులు తనువూ, మనసూ తేలిక చేసుకున్నారు.

"దాసుడి తప్పులు దణ్ణంతో సరిట. నీ ప్రేమదాసుడి తప్పులు శృంగారంతో సరి. ఏం మోహా?" నవ్వాడు శ్రీధర్ బట్టలు వేసుకుని డ్యూటీకి వెళ్లడానికి తయారవుతూ.

"ఊఁ..." అందామె మత్తుగా మూలుగుతూ అదే వీడ్కోలన్నట్లు.

ఆఫీసుకెళ్లి అతనా పాకెట్ను తన బాసు బోసుకందించాడు.

బోసు దానిని ఇన్స్పెక్టింగ్ ఆఫీసరుకి సమర్పించాడు.

ఆ ఆడాఫీసరు చీర పట్ల స్త్రీకుండే అపుకోలేని ఆత్రుత కొద్దీ... తనహోదా, పరిస్థితీ కూడా మరిచిపోయి అక్కడే, అప్పుడే పాకెట్ తెరిచేసి చీరని చూసేసుకుంది.

ఆమెకు- చీర నచ్చింది.

ఎంతో కథని దాచుకున్న విలువైన చీర మరి.

నచ్చకేం చేస్తుంది? ★

## హలో ఫ్రెండ్

**ఎన్.నజీర్ కలీమ్**
చదువు:బి.ఏ, వయసు:26సం.లు, హాబీలు:పత్రికలు చదవడం, అడ్రస్: ఎస్.నజీర్ కలీం, ఇం.నెం:13-200, గాంధీబొమ్మ, కడప-516001

**ఎం.నాగేష్కుమార్**
చదువు:ఇంటర్, వయసు:22సం.లు, హాబీలు:సినిమాలు చూడడం, అడ్రస్:ఎం.నాగేష్కుమార్, ప్లాట్ నెం:19, ఈస్ట్ హనుమాన్నగర్, బోడుప్పల్, హైదరాబాద్

**యం.వెంకి**
చదువు:బి.ఏ, వయసు:25సం.లు, హాబీలు:అక్షర జ్యోతి వాలంటీర్, అడ్రస్:యం.వెంకి, కేరాఫ్ ఎడిపి హోటల్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా-501401

**యం.వి.విస్వామి**
చదువు:బి.ఏ, వయసు:26సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:యం.వి.వి.స్వామి, గోనెపల్లి, చిన్నకోడూర్, సిద్దిపేట-502267

**డి.ఎం.ప్రసన్నకుమార్**
చదువు:ఇంటర్, వయసు:18సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:డి.ఎం.ప్రసన్నకుమార్, కేరాఫ్ డి.వెంకటేశ్వర్లు, ఇం.నెం: 22/105 సి, కోట స్ట్రీట్, నంద్యాల

**సిహెచ్.వెంకటేష్**
చదువు:బి.ఏ, వయసు:25సం.లు, హాబీలు: క్యారమ్స్, అడ్రస్:సిహెచ్.వెంకటేష్, రైల్వే క్వార్టర్స్ నెం:495/6, చింతల్బస్తీ, కాజీపేట-506003

**యన్.శ్రీనివాస్**
చదువు:ఎం.ఏ, వయసు:23సం.లు, హాబీలు:ప్రకృతి ఆరాధన, అడ్రస్:యన్.శ్రీనివాస్, ఇం.నెం: 16-11-642/1, దిల్సుఖ్నగర్, హైదరాబాద్-60

**యం.మధుసూదనరెడ్డి**
చదువు:ఐ.టి.ఐ, వయసు:18సం.లు, హాబీలు: క్రికెట్, అడ్రస్:యం.మధుసూదనరెడ్డి, సన్నాఫ్ మునిరెడ్డి, కె.అప్పాయపల్లి, కమలాపురం (మండలం), కడప-516289

**టి.బిక్షపతి**
చదువు:ఇంటర్, హాబీలు:క్రికెట్, అడ్రస్:టి.బిక్షపతి, రాంపూర్, హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా-505498

**వై.రాంబాబు**
హాబీలు:క్రికెట్, అడ్రస్:వై.రాంబాబు, కేరాఫ్ ఎం.డి.ఇస్మాయిల్, ఇం.నెం:12-15-92, జనతానగర్, మూసాపేట, హైదరాబాద్-18

**చుండూరి రంగారావు**
చదువు:బి.ఏ, వయసు:35సం.లు, హాబీలు: సంగీతం, అడ్రస్:చుండూరి రంగారావు, కేరాఫ్ శివశంకర బుక్స్టాల్, కైకలూరు-521333

**డి.లక్ష్మణరావు**
వయసు:24సం.లు, హాబీలు:కార్టూన్లు గీయడం, అడ్రస్:డి.లక్ష్మణ్, బాలాజీ కాఫీ డిపో, కోడుమూరు-518464

**జి.నూరిబాబు**
చదువు:ఇంటర్, వయసు:17సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:జి.నూరిబాబు, కేరాఫ్ అజంతా టైలర్స్, సి.సి.సి.టౌన్షిప్, మంచిర్యాల్-504302